# రెపరెపలాడిన త్రివర్ణ పతాక

## వాడవాడలా గణతంత్ర వేడుకలు

రిపబ్లిక్ డే వేడుకలు ఆదివారం దక్షిణ నియోజకవర్గ పరిధి పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. పలు కార్యాలయాలు, పాఠశాలలు, విద్యా సంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెప లాడింది. త్రివర్ణ పతాకాలతో యువత, చిన్నారులు వీధుల్లో సందడి చేశారు.



కనకమహాలక్ష్మి ఆలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఈవో శోభారాణి



ప్రేమసమాజం పాఠశాలలో జెండా ఎగురవేస్తున్న ఉపాధ్యక్షుడు కేశప్రగడ నరసింహమూర్తి

దాబాగార్డెన్స్: ప్రేమసమాజం పాఠశాలలో ఉపాధ్యక్షుడు కేశప్రగడ నరసింహమూర్తి జాతీయ జెండా ఎగుర వేసి గౌరవ వందనం సమర్పించారు. గణతంత్ర వేడుకల విశిష్టత గురించి పిల్లలకు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి కె. హరి మోహనరావు, సంయుక్త కార్యదర్శి గౌరీప్రసాద్, కార్యవర్గ సభ్యులు బుద్ధ లక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పి. కృష్ణారావు, కె. రామలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

**స్వామి వివేకానంద ఆశ్రమంలో..**
పాతనగరంలోని స్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థలో గౌరవ అధ్యక్షుడు డాక్టర్ సీఎంఏ జహీర్ అహ్మద్, రౌండ్ టేబుల్ సంస్థ సభ్యుడు మక్సూద్ అహ్మద్ జెండా వందనం చేశారు. పిల్లలకు పుస్తకాలు, చాకెట్లు, బిస్కెట్లు అందజేశారు. సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, సభ్యులు, ట్యూషన్ పిల్లలు పాల్గొన్నారు.

**ఉమెన్స్ కళాశాలలో..**
విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. మంజుల త్రివర్ణ పతాకం ఎగురవేశారు. కళాశాల ఎన్‌సీసీ వింగ్ జూనియర్ అండర్ ఆఫీసర్ సీహెచ్ లక్ష్మీ పల్లవి నేతృత్వంలో క్యాడెట్లు పెరేడ్ నిర్వహించారు. విద్యార్థులు నృత్య రూపకాలు, క్రీడా విన్యాసాలు, దేశ భక్తి గీతాలు ఆలపించారు. వైస్ ప్రిన్సిపాల్ వై. లక్ష్మి, ఐక్యూసీ కో ఆర్డినేటర్ బి. అనూష, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. కిరణ్మయి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

**ఏవీఎన్ కళాశాలలో..**
ఏవీఎన్ కళాశాలలో కరస్పాండెంట్ అదీప్ భానోజీ రావుకు ఎన్‌సీసీ క్యాడెట్లు గౌరవ వందనం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ మొజ్జాడ సింహాద్రినాయుడు, జి. శంకరనారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణకుమారి, ఏవీఎన్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ మురళి, కెప్టెన్లు జి. రామారావు, ప్రసన్నకుమార్, జి. సునీత, పైడి రజని, ఎన్‌సీసీ అధికారులు, ప్రోగ్రామింగ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



జెండా ఎగురవేస్తున్న జిల్లా మలేరియా అధికారి తులసీరాజ్

**హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ కార్యాలయంలో..**
హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ కార్యాలయంలో దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ పూర్వ ఉపకులపతి ప్రొఫెసర్ సత్యనారాయణ జెండా ఆవిష్కరించారు. కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్, సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్‌మూర్తి, కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు ఎస్‌వీ రమణ, అప్పారావు, ఇస్మాయిల్, వాసంతి తదితరులు పాల్గొన్నారు.

**ఏపీఎస్‌ఆర్‌టీసీలో..**
ఏపీఎస్‌ఆర్‌టీసీలో జిల్లా ప్రజా రవాణా అధికారి బి. అప్పలనాయుడు జాతీయ జెండా ఎగురవేశారు. జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఆర్టీసీ అధికారులు జి. సత్యనారాయణ, జె. తిరుపతి, వి. వంశీమోహని, బీవీవీపీ దుర్గాప్రసాద్, పీవీ నరసింహారావు, జి. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

**కనకమహాలక్ష్మి ఆలయం వద్ద..**
కనకమహాలక్ష్మి ఆలయ ప్రాంగణంలో ఈవో కె. శోభారాణి జాతీయ జెండా ఎగురవేశారు. ఏఈవో కె. తిరుమలేశ్వరరావు, వేదపండితులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

**జోన్–4 జెడ్సీకి అవార్డు..**
జగదాంబ: విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన జోన్–4 కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడుకు కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆదివారం మెరిట్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా జెడ్సీ మాట్లాడుతూ మరింత చిత్తశుద్ధితో సేవలందిస్తానని అన్నారు.

**జోన్–4 కార్యాలయంలో..**
జీవీఎంసీ జోన్–4 కార్యాలయంలో జెడ్సీ ఎం.మల్లయ్యనాయుడు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఉర్దూ పాఠశాల్లో..**
జీవీఎంసీ 39వ వార్డు ఉర్దూ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఖలీల్ అన్సారీ జెండా ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

**ఇన్‌స్పెక్టర్లకు సేవా అవార్డులు..**
జోన్–4 కార్యాలయంలో పారిశుద్ధ్య సేవలందిస్తున్న జీవీఎంసీ 30, 35 వార్డుల శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సింగూరు సత్యనారాయణ, కాశీవిశ్వనాథ్‌లకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెడ్సీ మల్లయ్యనాయుడు అవార్డులు అందజేశారు.



స్వామి వివేకానంద సంస్థలో జెండా ఎగురవేస్తున్న డాక్టర్ సీఎంఏ జహీర్ అహ్మద్



అవార్డు అందుకుంటున్న 30, 35 వార్డుల శానిటరీ ఇన్‌స్పెక్టర్లు



ఎంజీఎం హైస్కూల్లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న వాసవీ క్లబ్ అధ్యక్షుడు

**సమాచార శాఖ కార్యాలయంలో..**
మహారాణిపేట: జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు ఎస్.వి.రమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డివిజనల్ పౌరసంబంధాల అధికారి డి.నారాయణరావు, సహాయ పౌరసంబంధాల అధికారి వి.శ్రీనివాసరావు, ఎం.కిషోర్, సీనియర్ సహాయకులు వి.మాధవి, కె.వెంకటరావు, సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా మురళీనగర్ వద్ద గల ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయంలో ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి.మణిరామ్ జెండా ఎగురవేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

**33వ వార్డులో..**
అల్లిపురం: వార్డు వైఎస్సార్‌సీపీ నాయకుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిరిపల్లి రాము ఆధ్వర్యంలో మెయిన్‌రోడ్డులో గల మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం 25 మంది రిక్షా కార్మికులకు దుప్పట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. పీవీఎస్ రెడ్డి, ఉమామహేశ్వరరావు, పాల దామోదర్‌రెడ్డి, వేగి జగదీష్, రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**ఎంజీఎం హైస్కూల్లో..**
ఎంజీఎం హైస్కూల్లో 33వ వార్డు కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మి, వాసవీ క్లబ్ అధ్యక్షుడు సతీష్‌కుమార్, కోశాధికారి సుగ్గు శివకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్‌వీవీఎస్ నాగభూషణం జెండా వందనం చేసి విద్యార్థులకు బహుమతులు, మిఠాయిలు పంపిణీ చేశారు.

**పాపాహోంలో..**
పోలీస్ బ్యారెక్స్‌లో గల పాపాహోంలో ఏపీఈపీడీసీఎల్ విజిలెన్స్ ఎస్పీ సీహెచ్ రామకృష్ణ ప్రసాద్ జెండా ఆవిష్కరించారు. హోం అధ్యక్షుడు డి.సూర్యప్రకాశరావు, ఉపాధ్యక్షుడు పి.వెంకటేశ్వరరావు, కార్యదర్శి రమేష్‌చంద్రజైన్, ఎంపీ రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

**రవీంద్ర భారతి స్కూల్లో..**
డాబాగార్డెన్స్‌లోని రవీంద్ర భారతి స్కూల్లో గణతంత్ర వేడుకలు జరిగాయి. ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి ఎస్. వెంకటేష్, సీజీఎం ఆర్.వసంత, జీఎం కె.రమ్య, డీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**జిల్లా పరిషత్ కార్యాలయంలో..**
మహారాణిపేట: జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్‌పర్సన్ జె. సుభద్ర ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. సీఈవో నారాయణమూర్తి జెండా ఆవిష్కరణ చేయగా చైర్‌పర్సన్ తదితరులు జెండా వందనం స్వీకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**భారతీయ మత్స్య పరిశోధన సంస్థలో..**
భారతీయ మత్స్య పరిశోధన సంస్థ కార్యాలయంలో ముఖ్య అధికారి డి.భామిరెడ్డి జెండా వందనం చేశారు. జెట్టీలో ఉన్న మత్స్య షికారి, మత్స్యదర్శిని నౌకల్లో కూడా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**మలేరియా కార్యాలయంలో..**
మహారాణిపేట కృష్ణానగర్‌లోని జిల్లా మలేరియా కార్యాలయంలో మలేరియా అధికారి తులసీరాజ్ జెండా ఎగుర వేశారు. అధికారులు, మలేరియా సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారుల పెద్ద మనసు..

దాబాగార్డెన్స్: కొబ్బరితోటలో గల పలువురు ట్యూషన్ విద్యార్థులు ఏవీఎన్ కళాశాల డౌన్ రోడ్డులో గల ప్రేమసమాజం కుష్టు నివారణ కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న వారికి రూ.1600 ఆర్థిక సాయం, ఫ్రూట్స్ అందజేశారు. వీరంతా ప్రతి ఏటా వారి జన్మదినోత్సవం రోజున చాక్లెట్లు పంచకుండా, దాచుకున్న డబ్బును ఇలా సేవా కార్యక్రమానికి వినియోగించడం విశేషం. కార్యక్రమంలో ట్యూషన్ సెంటర్ నిర్వాహకుడు ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.



కుష్టు నివారణ కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న వారికి ఆర్థిక సాయం చేస్తున్న ట్యూషన్ పిల్లలు



మహిళా కళాశాలలో గౌరవ వందనం చేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ మంజుల తదితరులు



రిపబ్లిక్ డే వేడుకల్లో మాట్లాడుతున్న మేయర్ హరి వెంకట కుమారి



ఏపీఎస్‌ఆర్‌టీసీలో గౌరవ వందనం చేస్తున్న జిల్లా ప్రజా రవాణా అధికారి అప్పలనాయుడు



కలెక్టర్ ద్వారా ప్రశంసాపత్రం అందుకుంటున్న జోన్-4 జెడ్సీ మల్లయ్యనాయుడు



గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆకట్టుకున్న పిల్లల వేషధారణ



39వ వార్డు ఉర్దూ పాఠశాలలో జెండా ఎగురవేస్తున్న ఖలీల్ అన్సారీ



మహాత్మాగాంధీ విగ్రహం వద్ద రిక్షా కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న పచ్చిరిపల్లి రాము



దేశ నాయకుల వేషధారణలో రవీంద్ర భారతి విద్యార్థులు



డీపీఆర్‌వో కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఉప సంచాలకులు ఎస్.వి.రమణ



జెండా వందనం చేస్తున్న ప్రాంతీయ సంయుక్త సంచాలకులు మణిరామ్



చిన్నారి వేషధారులతో జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర, సీఈవో నారాయణమూర్తి తదితరులు



మత్స్య పరిశోధన సంస్థలో జెండా ఎగురవేస్తున్న జిల్లా ముఖ్య అధికారి భామిరెడ్డి



మత్స్యషికారీ నౌకలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న సిబ్బంది

## క్లుప్తంగా

### జ్యుడీషియల్ ఎంప్లాయీస్ నూతన కార్యవర్గం



నూతన కార్యవర్గ సభ్యులు

అల్లిపురం: విశాఖపట్నం జ్యుడీషియల్ క్లాస్ 4 ఎంప్లాయీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం జరిగింది. జిల్లా కోర్టు ఆవరణలో గల క్లాస్ ఫోర్ ఎంప్లాయీస్ భవనంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా యాళ్ళ అప్పారావు (నాయుడు), ఉపాధ్యక్షుడిగా సీహెచ్ సతీష్, కార్యదర్శిగా పి.శివశంకర్, జాయింట్ సెక్రటరీగా సీహెచ్‌వీ రమేష్(ఏకగ్రీవం), కోశాధికారిగా ఎం.అప్పల నరసమ్మ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన వారు మాట్లాడుతూ 9 సంవత్సరాల తర్వాత జ్యుడీషియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్‌కు ఎన్నికలు జరగాయన్నారు.

### మాంసం దుకాణాలకు జరిమానా

అల్లిపురం: గణతంత్ర దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా తెరచిన మాంసం దుకాణాల నుంచి అపరాధ రుసుం వసూలు చేసి, మాంసం, చికెన్, చేపలు స్వాధీనం చేసుకున్నట్లు జీవీఎంసీ చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ ఎన్.కిషోర్‌కుమార్ తెలిపారు. జీవీఎంసీ పరిధిలో వెటర్నరీ అధికారులు ఆదివారం దాడులు నిర్వహించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా దుకాణాలు తెరచిన దుకాణదారుల నుంచి రూ.16 వేల అపరాధ రుసుం వసూలు చేశామన్నారు. 240 కేజీల చికెన్, 43 కేజీల మటన్, 110 కేజీల చేపలు, రొయ్యలు సీజ్ చేసి డంపింగ్ యార్డులో పూడ్చిపెట్టినట్లు తెలిపారు.

### లేబర్ కోడ్‌ల రద్దుకు డిమాండ్





నిరసనలో పాల్గొన్న చిల్లర వర్తకులు

సీతంపేట : కార్మిక వర్గానికి నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు జి.వామనమూర్తి డిమాండ్ చేశారు. కార్మిక వర్గంపై పనిభారం పెంచుతూ, కనీస వేతనాలు అమలు చేయకుండా కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా అక్కయ్యపాలెం నరసింహనగర్ రోడ్‌లో చిల్లర వర్తకులతో కలిసి ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వామనమూర్తి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు కార్మిక వర్గాన్ని తాకట్టు పెడుతూ 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి పని భారం పెంచుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవీఎంసీ రోజువారీ ఆశీలు వసూలు పేరుతో చిల్లర వర్తకులపై మోపుతున్న ఆర్థిక భారం రద్దు చేయాలని కోరారు. నాయకులు రావికృష్ణ, పి.సాయికుమార్, జి.శ్రీనివాస్, కె.ప్రకాష్, మహాలక్ష్మి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

### స్వీయ కవితా పఠనం

సీతంపేట : గణతంత్ర దినోత్సవం సందర్భంగా విశాఖ సాహితి ఆధ్వర్యంలో శ్రీలలితాపీఠంలో స్వీయకవితా పఠనం నిర్వహించారు. సభాధ్యక్షురాలు ఆచార్య కోలవెన్ను మలయవాసిని మాట్లాడుతూ దేశమంతటా 76వ గణతంత్ర దినోత్సవాలు జరుపుకోవడం హర్షణీయమన్నారు. విశ్రాంత పోలీస్ అధికారి, రచయిత కరణం సత్యనారాయణ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారిని స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. నేటి ఈ స్వాతంత్ర్య వారి త్యాగఫలం అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం వారు ఎన్నో ఉద్యమాలు సాగించారని, వారి త్యాగం వెలకట్టలేనిదని కొనియాడారు. రచయితలు సోమంచి వినయ భూషణరావు, ఎ.ప్రసాద్, పిళ్లా వెంకట రమణమూర్తి, రామరాజు విశాలాక్షి, నాగుల శ్రీనివాస్, జి.ఇందిర, కె.పాండురంగ విఠల్ మూర్తి, చిన సూర్యనారాయణ, భీమేశ్వరరావు తదితరులు స్వీయ కవితా పఠనం చేశారు.

## మహిళలకు ఆశ్రయం



మహిళను తరలిస్తున్న హోం కార్యదర్శి వాసు

సీతమ్మధార: విజయనగరం వేపాడకు చెందిన పత్తిలి సునీత (30) భర్త వేధింపులు తాళలేక విశాఖ వచ్చేసింది. ఆమెకు 6వ తరగతి చదువుతున్న 11 సంవత్సరాల కుమార్తె ఉంది. రైల్వేస్టేషన్‌లో ఆమెను గుర్తించిన రైల్వే పోలీసులు ఏయూటీడీ వసతి గృహ నిర్వాహకులకు అప్పగించగా షెల్టర్ హోంలో ఆమెకు ఆశ్రయం కల్పించారు. ఈ కార్యక్రమంలో వసతిగృహం మేనేజర్ జ్యోతిర్మయి, కేర్‌టేకర్లు పాల్గొన్నారు.



షెల్టర్ హోంలో సునీత

**షెల్టర్ హోంకు మహిళ తరలింపు..**
సీతమ్మధార: కైలాసపురంలో ఒంటరిగా తిరుగుతున్న మహిళ గురించిన సమాచారంతో ఏయూటీడీ కార్యదర్శి ప్రగడ వాసు ఆమెను షెల్టర్ హోంకు తరలించారు. ఆమెకు సుమారు 45 ఏళ్ల వయసు ఉంటుందని, హిందీలో మాట్లాడుతున్న షెల్టర్ నిర్వాహకులు తెలిపారు. ఆమె మానసిక రోగిగా గుర్తించారు. దుస్తులిచ్చి, భోజనం పెట్టారు. శ్రద్ధ సైకియాట్రిస్ట్ డాక్టర్ శ్రావణి ఆమెకు చికిత్స చేస్తున్నారు. సంస్థ కార్యదర్శి ప్రగడ వాసు, మేనేజర్ జ్యోతిర్మయి, కేర్‌టేకర్లు పాల్గొన్నారు.

## అప్పన్నకు విశేషంగా ఆర్జిత సేవలు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆదివారం ఆర్జిత సేవలు విశేషంగా జరిగాయి. ఉదయం 7 గంటల నుంచి స్వర్ణపుష్పార్చన ఘనంగా నిర్వహించారు. ఆలయ కల్యాణమండపంలో వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను అధిష్టింపజేశారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం జరిపి, 108 స్వర్ణసంపెంగలతో అష్టోత్తరశతనామావళి పూజ నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలను అందజేశారు.

**వైభవంగా నిత్యకల్యాణం :** శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆదివారం నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ కల్యాణమండపంలో వేదికపై స్వామివారిపై ఉత్సవమూర్తులను వేంజేపచేసి ఉదయం 9.30 గంటల నుంచి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

## ఘనంగా రాచపోలమాంబ పరస





విశేష అలంకరణలో రాచపోలమాంబ అమ్మవారు, సందడిగా నేరెళ్లకోనేరు

అల్లిపురం: జీవీఎంసీ 32వ వార్డులో వెలసిన శ్రీ రాచపోలమాంబ అమ్మవారి పరస ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేరెళ్లకోనేరు, ఏడుగుళ్ల స్లమ్, మార్కెట్ రోడ్డు, బంగారమ్మమెట్ట, కర్ణాలవీధి, పీలావారి వీధి, చలువ తోట, అల్లిపురం మెయిన్‌రోడ్డు, కుమ్మరవీధి, దేవాంగుల వీధి తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



బొమ్మలు కొంటున్న ప్రజలు

## రక్తదానానికి విశేష స్పందన

మురళీనగర్ : మురళీనగర్ సెక్టార్ – 3లోని ప్రశాంతి ఆధ్యాత్మిక పార్కులో విశాఖపట్నం వివేకానంద యువ మహామండలి, ఆధ్మాత్మిక పార్కు సంయుక్త ఆధ్వర్యంలో ఏఎస్ రాజా బ్లడ్ బ్యాంకు సహకారంతో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ముందుగా వివేకానందుడి విగ్రహానికి ఏఎస్ రాజా వాలంటరీ బ్లడ్ బ్యాంకు డాక్టర్ ఎం.సూర్యతేజ, పార్కు అధ్యక్షుడు జి.వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రిటైర్డ్ ఎయిర్‌ఫోర్సు అధికారి డాక్టర్ సోమనాథ్ సాహు పాల్గొని భారతదేశం అభివృద్ధికి యువత నిర్వహించాల్సిన విధులను వివరించారు. ఈ సందర్భంగా 28 మంది యువకులు రక్తదానం చేశారు. వీరికి సర్టిఫికెట్లు అందించారు. పార్కు అధ్యక్ష, కార్యదర్శులు డి.వెంకటేశ్వరరావు, జీవీ రత్నం, వీవీవైఎం అధ్యక్షుడు కె.లక్ష్మీనారాయణ, కార్యదర్శి పి.చంద్రశేఖర్, వీవీవైఎం సభ్యులు పాల్గొన్నారు.



శిబిరంలో రక్తదానం చేస్తున్న యువకులు

## బైక్‌ల చోరీతో బేజారు

సీతమ్మధార : నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనాల చోరీలు పెరిగిపోతున్నాయని సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో రాత్రి పూట ఇళ్ల ఎదురుగా, రోడ్డు మీద పార్కింగ్ చేసిన వాహనాలు చోరీకి గురవుతున్నాయని పలువురు వాహనచోదకులు వాపోతున్నారు. ఫోర్త్‌టౌన్ క్రైం పోలీసులు కూడా నిందితులను పట్టుకోలేక, వాహనాలను రికవరీ చేయలేక తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. స్టేషన్ పరిధిలో గల సంగమ్, శరత్ థియేటర్, రైల్వేస్టేషన్, రైల్వే న్యూ కాలనీ, ద్వారకానగర్, దొండపర్తి, అక్కయ్యపాలెం తదితర ప్రాంతాల నుంచి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి. వారంలో కనీసం రెండు ఫిర్యాదులు వస్తున్నాయని తెలుస్తోంది. రాత్రిపూట పోలీసుల గస్తీ అంతంతమాత్రంగానే ఉండడం కారణంగానే ద్విచక్రవాహనాల చోరీలు బాగా పెరిగిపోయాయని ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు. స్థానిక దొంగలే ద్విచక్రవాహనాల చోరీలకు పాల్పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ దొంగలు కూడా ఎక్కడో ఒక చోట ఈ వాహనాలు వదిలేసి పరారవుతున్నారని తెలుస్తోంది. మరోవైపు వాహనాలు పోగొట్టుకుని స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వస్తున్న బాధితుల వద్ద క్రైం పోలీసులు చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణ చోరీ కేసులకు తోడు ద్విచక్రవాహనాల చోరీ కేసులను కూడా పోలీసులు సకాలంలో రికవరీ చేయలేక పోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.